**ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం**

**ప్రాంతీయ వార్తా విభాగం**

**జాతీయ వార్తలు**

**తేది: 21.06.2026** **సమయం:19.05 గంటలు**

**ముఖ్యాంశాలు**

1. "NEET-UG 2026 రీఎగ్జామినేషన్ " ఈ రోజు అత్యంత భద్రతా ఏర్పాట్ల మధ్య ప్రశాంతంగా నిర్వహించారు.
2. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు కోల్‌కతాలో స్వదేశీ సాంకేతికతతో నిర్మించిన మూడు భారతీయ నౌకాదళ నౌకలను - నౌకాదళంలోకి ప్రవేశపెట్టారు.
3. భారత్ అధ్యక్షతన 11వ BRICS ఇంధన శాఖ మంత్రుల సదస్సు ఈ నెల 25, 26 తేదీలలో హర్యానాలో నిర్వహిస్తుంది.
4. ఫిఫా ప్రపంచకప్‌లో ఈ రాత్రి గ్రూప్-H మ్యాచ్‌లో స్పెయిన్ నేషనల్ ఫుట్ బాల్ జట్టు – సౌదీ అరేబియా నేషనల్ ఫుట్ బాల్ జట్టుతో తలపడుతుంది.

……………………………………………………

**EVE NEET-EXAM**

NEET-UG 2026 రీఎగ్జామినేషన్ ఈ రోజు అత్యంత భద్రతా ఏర్పాట్ల మధ్య నిర్వహించారు. దేశంలోని 551 నగరాల్లో, విదేశాల్లోని 14 నగరాల్లో ఈ పరీక్ష జరిగింది. మొత్తం 22 లక్షల 79 వేల మందికి పైగా అభ్యర్థులు పరీక్షకు హాజరయ్యారు. పరీక్ష మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల 15 నిమిషాల వరకు, ఇంగ్లీష్‌తో పాటు 12 భారతీయ భాషల్లో నిర్వహించారు.

పరీక్షకు ముందు, నిన్న నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ దేశవ్యాప్తంగా మాక్ డ్రిల్ నిర్వహించి, అన్ని వ్యవస్థల పనితీరును పరీక్షించింది. ఇందులో జామర్లు, సీసీటీవీ కెమెరాలు, బయోమెట్రిక్

వెరిఫికేషన్ సిస్టమ్స్ వంటి భద్రతా ఏర్పాట్లను పరిశీలించింది. పరీక్ష సజావుగా, పారదర్శకంగా జరగడానికి పర్యవేక్షకులు, కోఆర్డినేటర్లు, పరిపాలనా అధికారులు, పోలీసులతో పాటు రెండు లక్షలకుపైగా సిబ్బందిని నియమించారు.

.....NSD

**DAY PM-NAVY PLATFORMS**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు పశ్చిమ బెంగాల్‌లోని కోల్‌కతాలో స్వదేశీ సాంకేతికతతో నిర్మించిన మూడు భారతీయ నౌకాదళ నౌకలు - ఐఎన్ఎస్ దూనగిరి, ఐఎన్ఎస్ సంశోధక్, ఐఎన్ఎస్ అగ్రయ్ లను - నౌకాదళంలోకి ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మోదీ.... నౌకానిర్మాణ రంగంలో భారతదేశం ఒక కొత్త దార్శనికతతో ముందుకు సాగడం ప్రారంభించిందని అన్నారు. ఇటీవలి సంవత్సరాలలో కేంద్ర ప్రభుత్వం పలు విధానపరమైన సంస్కరణలను చేపట్టిందని పేర్కొన్నారు. దేశీయ నిర్మాణ సామర్థ్యాన్ని పెంపొందించడానికి ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు ప్రధానమంత్రి గుర్తుచేశారు. నౌకల నిర్మాణం, నౌకల మరమ్మత్తు నిర్వహణ లను ఒక ప్రధాన జాతీయ మిషన్‌లో భాగంగా పరిగణిస్తున్నట్లు తెలిపారు.

**S/B – PM MODI**

ఈ యుద్ధనౌకలను నౌకాదళంలోకి ప్రవేశపెట్టడం భారతదేశ భవిష్యత్తుకు సంకేతమని ప్రధానమంత్రి పునరుద్ఘటించారు. రాబోయే సంవత్సరాల్లో భారతదేశ సముద్ర రంగం లక్షలాది కొత్త ఉద్యోగాలను సృష్టించే సామర్థ్యాన్ని కలిగి ఉందని చెప్పారు. దేశంలో రక్షణ రంగ ఉత్పత్తి వేగంగా వృద్ధి చెందడమే కాకుండా, రక్షణ ఎగుమతులు కూడా మునుపెన్నడూ లేని వేగంతో పెరిగాయని అన్నారు.

.....NSD

**PREZ- JABALPUR- CONVOCATION**

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ రోజు మధ్యప్రదేశ్‌లోని జబల్‌పూర్‌లో నిర్వహించిన రాణి దుర్గావతి విశ్వవిద్యాలయం 36వ స్నాతకోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ విభాగాలకు

చెందిన ప్రతిభావంతులైన విద్యార్థులకు ఆమె బంగారు పతకాలు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముర్ము.... రాణి దుర్గావతి – ధైర్య సాహసాలకు, ప్రతీక అని, భారతీయ మహిళలకు నిరంతరం స్ఫూర్తినిస్తూ, భవిష్యత్ తరాలకు కూడా ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు. 2047 నాటికి అభివృద్ధి చెందిన భారతదేశ నిర్మాణ లక్ష్యం సమాజంలోని ప్రతి వర్గానికి, ప్రతి వ్యక్తికి అభివృద్ధి ఫలాలు చేరినప్పుడే సాధ్యమవుతుందని అన్నారు. సమాజ అభివృద్ధికి - విద్య అత్యంత ప్రభావవంతమైన సాధనమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మధ్యప్రదేశ్ గవర్నర్, విశ్వవిద్యాలయ ఛాన్సలర్ మంగుభాయ్ పటేల్ , ముఖ్యమంత్రి మోహన్ యాదవ్, ఉన్నత విద్యాశాఖ మంత్రి ఇందర్ సింగ్ పర్మర్ హాజరయ్యారు. రాష్ట్రపతి రేపు కునో నేషనల్ పార్క్ ను సందర్శిస్తారు.

.....NSD

**BRICS-ENERGY MINISTERS MEETING**

భారత్ అధ్యక్షతన 11వ BRICS ఇంధన శాఖ మంత్రుల సదస్సు ఈ నెల 25, 26 తేదీలలో హర్యానాలో నిర్వహిస్తుంది. ఇంధన భద్రత - సుస్థిరత, ఇంధన లభ్యత – ఈక్విటీ, సాంకేతికత - ఆవిష్కరణలు అనే మూడు అంశాల పై ఈ సదస్సులో ప్రధానంగా దృష్టి సారిస్తారు. BRICS కు చెందిన 11 సభ్య దేశాల ఇంధన మంత్రులు, ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొని ఇంధన భద్రత, సుస్థిర అభివృద్ధి, ఆవిష్కరణల రంగాల్లో సహకారాన్ని మరింత బలోపేతం చేస్తారు. ఈ సదస్సు గ్లోబల్ సౌత్ దేశాల ప్రాధాన్యతలను ముందుకు తీసుకెళ్లడానికి భారత్‌కు ఒక ముఖ్యమైన వేదికగా నిలవనుంది. అలాగే సమగ్రత, సమానత్వం , సుస్థిరతతో కూడిన ప్రపంచ ఇంధన భవిష్యత్తును రూపుదిద్దడంలో భారత్ కీలక పాత్ర పోషించనుంది.

.....NSD

**VAISHNAW-RAJASTHAN VISIT**

రాజస్థాన్ లోని బీకనేర్ రైల్వే స్టేషన్‌లో లాల్ ఘర్ – సబర్మతి రైలును కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయన .... రాజస్థాన్

సరిహద్దు ప్రాంతమంతటా రైల్వే నెట్‌వర్క్ ను ఏర్పాటు చేయడానికి పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ ప్రాజెక్టు ద్వారా సరిహద్దు ప్రాంతాల్లో నివసించే ప్రజలకు రైల్వే అనుసంధానం కల్పించవచ్చని, జాతీయ భద్రత దృష్ట్యా ఇది వ్యూహాత్మకంగా ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా భారతీయ రైల్వేల ఆధునీకరణ వేగంగా కొనసాగుతోందని, దేశంలోని 1,300 రైల్వే స్టేషన్లలో ఆధునీకరణ పనులు జరుగుతున్నాయని, వాటిలో రాజస్థాన్‌లోని అనేక స్టేషన్లు కూడా ఉన్నాయని తెలిపారు.

అశ్వినీ వైష్ణవ్ జైపూర్‌లోని ఖాతీపురా రైల్వే స్టేషన్ నుండి ఖాతీపురా – దర్భాంగ అమృత్ భారత్ ఎక్స్ ప్రెస్ రైలును ప్రారంభిస్తారు. అలాగే ఖాతీపురాలో నిర్మించిన మెగా కోచింగ్ టెర్మినల్‌ను ప్రారంభించి, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రైల్వే స్టేషన్లలో ఏర్పాటు చేసిన పలు ప్రయాణికుల సౌకర్యాలను ప్రజలకు అంకితం చేస్తారు.

.....NSD

## YOGA DAY

ఈరోజు భారతదేశంతో పాటు ప్రపంచవ్యాప్తంగా 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని 'ఆరోగ్యకరమైన వృద్ధాప్యం కోసం యోగా' అనే ఇతివృత్తంతో జరుపుకున్నారు. కోల్‌కతాలోని రెడ్ రోడ్ లో జరిగిన యోగా దినోత్సవ వేడుకలకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వం వహించారు, అక్కడ జరిగిన యోగా సాధనలో వేలాది మంది ప్రజలు ఆయనతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాన మంత్రి మోదీ ప్రసంగిస్తూ, జూన్ 21 న భూమిపై కొన్ని ప్రాంతాలలో అత్యంత సుదీర్ఘమైన పగలు సమయం ఉంటుందని, యోగా వల్ల ఇది ఇప్పుడు అతిపెద్ద సామాజిక వేడుక దినంగా మారిందని అన్నారు. యోగా అనేది కేవలం శారీరక వ్యాయామం మాత్రమే కాదని, ఇది ఏ వయస్సు వారికైనా పరిమితం కాదని పేర్కొన్నారు. యోగాను కేవలం నిర్దిష్ట సందర్భాలకే పరిమితం చేయకూడదని, దానిని మన జీవితాల్లో ఒక భాగం చేసుకోవాలని ఆయన కోరారు.

......NSD

**EVE FIFA WORLD CUP**

ఫిఫా ప్రపంచకప్‌లో ఈ రాత్రి గ్రూప్-H మ్యాచ్‌లో స్పెయిన్ నేషనల్ ఫుట్ బాల్ జట్టు – సౌదీ అరేబియా నేషనల్ ఫుట్ బాల్ జట్టుతో తలపడుతుంది. అమెరికాలోని అట్లాంటా లో జరగనున్న ఈ మ్యాచ్ భారత కాలమానం ప్రకారం రాత్రి 9గంటల 30 నిమిషాలకు ప్రారంభమవుతుంది.

మరో గ్రూప్-G పోరులో, బెల్జియం నేషనల్ ఫుట్ బాల్ జట్టు – ఇరాన్ నేషనల్ ఫుట్ బాల్ జట్టు తో ఆడుతుంది. అమెరికాలోని లాస్ ఏంజిల్స్ లో జరిగే ఈ మ్యాచ్ - భారత కాలమానం ప్రకారం అర్ధరాత్రి 12 గంటల 30 నిమిషాలకు ప్రారంభమవుతుంది.

......NSD

**IMD WEATHER**

పశ్చిమ బెంగాల్, సిక్కిం ప్రాంతాలలో ఈ రోజు అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంటూ భారత వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ ను జారీ చేసింది. అలాగే గురువారం వరకు అస్సాం, మేఘాలయలోని కొన్ని ప్రాంతాలలో భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని కూడా ఆశాఖ పేర్కొంది. దీనితో పాటు మంగళవారం వరకు బీహార్, ఒడిశా, తీరప్రాంత కర్ణాటక, తమిళనాడు, పుదుచ్చేరి, రాయలసీమ, కారైకాల్, కేరళ మాహే ప్రాంతాలలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది.

....NSD

**SANJIO::KAVITA DP-I 21.06.2026**

**PREZ- JABALPUR- CONVOCATION**

President Droupadi Murmu today attended the 36th Convocation Ceremony of Rani Durgavati University in Jabalpur, Madhya Pradesh. On the occasion, she awarded gold medals to meritorious students from different faculties. Madhya Pradesh Governor and Chancellor Mangubhai Patel, Chief Minister Dr Mohan Yadav and Higher Education Minister Inder Singh Parmar were also present at the ceremony.

Addressing the gathering, the President said that Rani Durgavati, after whom the university is named, was a symbol of courage, bravery and valour. She said that Rani Durgavati continues to inspire Indian women and will remain a source of inspiration for future generations.

President Murmu said that a large tribal population lives in the areas surrounding the university. She urged people associated with the university to work for the empowerment of tribal communities, disadvantaged groups and especially young girls.

She said that tribal communities are self-respecting and often do not speak openly about their problems. In such a situation, educated young people should stay connected with their villages and communities and help spread awareness about government schemes and opportunities.

The President said that the goal of building a developed India by 2047 can be achieved only when the benefits of development reach every section of society and every individual. She added that education is the most effective tool for the development of both individuals and society. Therefore, continuous efforts should be made for the education and overall development of tribal communities.

On June 22, President Murmu is scheduled to visit Kuno National Park, where she will interact with members of the Sahariya tribe, cheetah trackers and the park's field team.

**<>ABHINAV GOEL/JABALPUR/MAIL/1348**

**SANJIO::KAVITA DP-I 21.06.2026**

**VAISHNAW-RAJASTHAN VISIT**

Union minister for Railway, IT and information and broadcasting, Ashwini Vaishnaw has said that work is underway on a project to establish a rail network across the entire border region of Rajasthan. He said the project will not only provide railway connectivity to people living in the border areas but will also be strategically important from a national security perspective. He said that DPR of this project is being prepared.

Mr. Vaishnaw was addressing a programme today before flagging off the Lalgarh-Sabarmati train from Bikaner railway station. He said that the modernization of Indian Railways is progressing at a rapid pace across the country. Redevelopment and modernization work is currently underway at 1,300 railway stations nationwide, including several stations in Rajasthan.

The Union Minister further stated that railway projects worth more than ₹76,000 crore are currently being implemented in Rajasthan. He noted that around 12 years ago, the state received a railway development budget of just over ₹650 crore, whereas railway development works in Rajasthan now receive annual investments of more than ₹10,000 crore. Mr. Vaishnaw will flag off the Khatipura-Darbhanga Amrit Bharat Express from Khatipura Railway Station in Jaipur. He will also inaugurate the Mega Coaching Terminal at Khatipura and dedicate various passenger amenity facilities at railway stations across the state to the public.

**<>DR JITENDRA DWIVEDI/ JAIPUR /MAIL/1242**

**SWATI EP II 21.06.26**

**EVE FIFA WORLD CUP**

In FIFA World Cup, Spain will take on Saudi Arabia in Group H fixture tonight at Atlanta in United States. The match will begin at 9:30 PM Indian Time.

In another clash, Belgium will face Iran in Group G match at Los Angeles in US at 12:30 AM. In the other matches, Germany secured berth in the knockout stage after defeating Ivory Coast 2-1 in Toronto, Canada. The four-time champions bounced back strongly after group-stage exits in 2018 and 2022.

A dominant Japan produced the biggest margin of victory for an Asian nation in a World Cup match as they eliminated Tunisia with a 4-0 win. A sensational performance from goalkeeper Eloy Room created history for Curacao as they earned a first World Cup point by holding Ecuador to a 0-0 draw in Kansas City.<><><>

**VIKAS/NET/1622**

**SANJIO DP-I 21.06.2026**

**IMD WEATHER**

The India Meteorological Department has issued a red colour warning for extremely heavy rainfall over Sub Himalayan West Bengal and Sikkim today. IMD also predicted heavy to very heavy rainfall at isolated places over Assam and Meghalaya till Thursday. The met department noted that

the North Eastern States are expected to receive fairly widespread to widespread rainfall till 26th of this month. It further added that heavy rainfall is expected over Bihar, Odisha, Coastal Karnataka, Tamil Nadu, Puducherry, Rayalaseema, Karaikal, Kerala and Mahe till Tuesday.

Meanwhile, IMD has predicted heat wave conditions at isolated places over East Uttar Pradesh and Vidarbha for the next three to four days. Bihar and Telangana are also expected to experience heat wave conditions today. The Met Department has advised the fishermen to not venture into the Bay of Bengal and Arabian Sea till 25th of this month.

**YOGA DAY**

The 12th International Day of Yoga is being celebrated across India and around the world today with the theme Yoga for Healthy Ageing. The theme highlights the importance of adopting Yoga as a lifelong practice for healthy, active and dignified ageing.

**Prime Minister Narendra Modi led the nation in observing the 12th International Day of Yoga from Kolkata's Red Road, where thousands of people joined him in performing the morning exercises. Participating in the Common Yoga Protocol session, Mr Modi performed yoga alongside thousands of practitioners at the iconic venue.**

**Speaking on the occasion, Mr Modi said, June 21 marks longest day on Earth, it has now become largest community celebration day because of yoga. Prime Minister said, Yoga is not just physical exercise, not restricted to any age group; it is expression of human spirit. He said, our target should be more flexible at 40 than we were at 20 and to be more energetic at 50 than we were at 30. Mr Modi said, Yoga helps us live in balanced manner and find path to physical fitness through mental health. Prime Minister said, we should not restrict yoga to only particular occasions, it must be made part of our lives. Mr Modi said, 'Yoga 365' slogan has been made popular this year by the government with 100-day online yoga classes.**

**Since the inception of the International Day of Yoga in 2015, Mr Modi has led celebrations from various locations, including**

**New Delhi, Chandigarh, Lucknow, Mysuru, New York, Srinagar and Visakhapatnam.**

**SWATI EP-I 21.06.2026**

**BRICS-ENERGY MINISTERS MEETING**

India will host the 11th BRICS Energy Ministers' Meeting in Haryana, on the 25th and 26th of this month under its BRICS Chairship 2026. The meeting will focus on three key priorities- Energy Security and Sustainability, Energy Access and Equity, and Technology and Innovation. Energy Ministers and senior officials from all 11 BRICS member countries will participate in the meeting to strengthen cooperation on energy security, sustainability and innovation. India's BRICS Chairship this year is guided by the theme, Building for Resilience, Innovation, Cooperation and Sustainability. The Meeting will also provide an important platform for India to advance the priorities of the Global South and contribute to shaping an inclusive global energy future. <> <><>

**AMAN/ISHANI/1623 HRS**

**SWATI EP-I**

**21.06.2026**

**EVE NEET-EXAM**

The National Eligibility-cum-Entrance Test (NEET-UG) 2026 re-examination for admission to undergraduate medical courses was conducted today amid tight security arrangements. It was held across 551 cities in India and 14 cities abroad for more than 22.79 lakh candidates. The examination was conducted from 2 PM to 5:15 PM in English and 12 Indian languages.

Ahead of the examination, the National Testing Agency (NTA) conducted a nationwide mock drill yesterday to verify the functioning of all systems, including jammers, CCTV cameras, biometric verification systems, and frisking procedures. More than two lakh personnel, including

observers, coordinators, police personnel, and administrative staff, were deployed to ensure the smooth, secure, and transparent conduct of the examination.

A multi-layered security framework was put in place, including CCTV surveillance, Aadhaar-based biometric verification, GPS-enabled vehicles with police escorts for the transportation of examination materials, and secure handling of confidential documents under sealed protocols. The NTA also actively monitored social media platforms to curb misinformation and prevent malpractice..

<><><> **SUPARNA/SAKLEN/1750**

**SANJIO** **MP-I**
**21.06.2026**

**DAY PM-NAVY PLATFORMS**

Prime Minister Narendra Modi **today commissioned** three indigenously built Indian Navy platforms - INS Dunagiri, INS Sanshodhak and INS Agray in Kolkata today. Designed by the Navy’s Warship Design Bureau and built by Garden Reach Shipbuilders and Engineers, the vessels are intended to strengthen combat operations, hydrographic surveying and anti-submarine warfare.

INS Dunagiri, a Project 17A stealth frigate, is armed with BrahMos missiles and medium-range air defense systems. INS Sanshodhak is a survey vessel designed for coastal and deep-water hydrographic operations, while INS Agray is an anti-submarine warfare craft equipped with torpedoes, rocket launchers and sonar systems for coastal defense.

The Navy said the vessels have more than 75 percent indigenous content and involved over 200 micro, small and medium enterprises, highlighting the growth of India’s domestic shipbuilding industry.

**CB/JPG/PIB/0453**